క్లుప్తంగా

ప్రతిభా పరీక్షలు ఆలోచన శక్తిని పెంపొందిస్తాయి



మాట్లాడుతున్న తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం డివిజన్ బాధ్యుడు కొర్ర కృష్ణకాంత్

మిర్యాలగూడ: ప్రతిభా పరీక్షలు విద్యార్థుల్లో ఆలోచన శక్తిని పెంపొందిస్తాయని తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం డివిజన్ బాధ్యుడు కొర్ర కృష్ణకాంత్‌నాయక్ అన్నారు. బుధవారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని బకల్‌వాడీ జెడ్పీహైస్కూల్‌లో మండల స్థాయి ప్రతిభ పరీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సైదిరెడ్డి, పండిత్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తావుర్యానాయక్, శ్రీశైలం, బాలు, జ్యోతి, స్వాతి పాల్గొన్నారు.

జాజుల లింగం గౌడ్‌కు సన్మానం



హైదరాబాద్‌లో జాజుల లింగం గౌడ్‌ను సన్మానిస్తున్న ఏఎస్పీ రాందాస్‌నాయక్

మిర్యాలగూడ టౌన్: హిందువులకు అత్యంత పవిత్రమైన గీతా జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్‌ను బుధవారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో వనపర్తి అడిషనల్ ఎస్పీ తేజావత్ రాందాస్‌నాయక్ సన్మానించారు. లింగం గౌడ్ నిరంతరం బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి అనేక ఉద్యమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నక్క శ్రీనివాస్ యాదవ్, రాధా, కుసుమ తదితతరులున్నారు.

శ్రీసాయి సత్య వ్రతాలు



శ్రీసాయిదత్తాశ్రమంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణ సమీపంలోని రైల్వే కాలనీలో గల శ్రీసాయి దత్తాశ్రమంలో బుధవారం శ్రీసాయి సత్య వ్రతాలను నిర్వహించారు. అంతకుముందు ఆలయంలోని నాగసాయి, దత్తాత్రేయ విగ్రహాలను అభిషేకించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుండా శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య, సోమన్న, పందిరి సత్యనారాయణ, జగన్నాథ రావు, జానకిరాముడు, రవి, కిరణ్, వెంకన్న, డాక్టర్ శ్రీనివాస్‌బాబు, అరుణ, భాగ్యలక్ష్మి, పద్మ, చంద్రకళ, కళ్యాణి, భవాని, శారద తదితరులున్నారు.

గీతా జయంతి



మిర్యాలగూడలోని గ్రంథాలయంలో గీతా జయంతి నిర్వహిస్తున్న యోగా సభ్యులు

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల మేరెడ్డి రామ చంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో బుధవారం పతాంజలి యోగా గురువు పాలిశెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో గీతా జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో యోగా సాధకులు రాజయ్య, గోవర్ధన్‌రెడ్డి, శంకర్‌నాయక్, శ్రీనివాస్, అరుణ, భాగ్యలక్ష్మి, వాసవి తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకురాలికి డాక్టరేట్

నల్లగొండ రూరల్: పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు వసంతకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ఓయూలో ప్రొఫెసర్ హరిపద్మశ్రీ పర్యవేక్షణలో సూర్యకాంతి, దుర్కోత్సార కాంతి అంశంపై పరిశోధనలు చేసినందుకు డాక్టరేట్ లభించినట్లు బుధవారం వసంత తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రాజు, అధ్యాపకులు ఆమెను అభినందించారు.

అల్లుకున్న నిర్లక్ష్యం

హాలియా: హాలియా మున్సిపాలిటీ పరిధిలోని లారీ అసోసియేషన్ వెనుక భాగంలో ఉన్న వీధిలో విద్యుత్ స్తంభం వైర్ల చుట్టూ చెట్ల తీగలు అల్లుకున్నాయి. తరచూ ఫీజులు కొట్టేయడంతోపాటు ఇంట్లో ఉన్న గృహోపకరణాలు కాలిపోతున్నాయి. ఈ విషయాన్ని పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంబానికి అల్లుకున్న తీగలను తొలంగించి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.



హాలియాలో విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగలు

మూలనపడ్డ సమాచార బోర్డులు

మిర్యాలగూడ: ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సేవలతోపాటు సమాచార కార్యదర్శి పేరు, సెల్ ఫోన్ నంబర్లు ప్రదర్శించాల్సి ఉన్నప్పటికీ పలు ప్రభుత్వ శాఖల్లో అమలు కావడం లేదు. మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో పౌర సేవల చార్ట్‌తోపాటు సమాచార హక్కు చట్టం బోర్డు ఓ మూలనపడి ఉండడమే ఇందుకు నిదర్శనం. మున్సిపల్ కార్యాలయంలోనే కాదు ఆర్‌అండ్‌బీ శాఖ, తహసీల్దార్, ఎంపీడీఓ, ఉపాధి హామీ, కార్మికశాఖ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు కనపడడం లేదు. దీంతో సమాచారం కోసం వచ్చే ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులను ప్రదర్శించడంతోపాటు సంబంధిత అధికారి పేరు, సెల్ ఫోన్ నంబర్లు కచ్చితంగా ప్రదర్శించాలని డిమాండ్ చేస్తున్నారు.



మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో మూలన పడేసిన సమాచార హక్కు చట్టం బోర్డు

కొబ్బరి చెట్టుకు అయ్యప్ప మాలధారుల పూజలు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని రెడ్డికాలనీలో బుధవారం కర్నాటి ఆంజనేయులు 18 సార్లు అయ్యప్ప మాలధారణ చేయడంతో పులిమేడు ఆశ్రమంలో కొబ్బరి చెట్టుకు ప్రధాన గురుస్వామి, వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా విఘ్నేశ్వరుడి పూజ, కుమారస్వామి, సాయిపూజ, దత్తాత్రేయ పూజలతో పాటు అయ్యప్ప పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు గోదాల జానకిరాంరెడ్డి, గొట్టిముక్కల లక్ష్మణ్, దేశిడి కిశోర్‌రెడ్డి, యాదిరెడ్డి, దప్పు శ్రీనివాస్, కుప్పాల శ్రీనివాస్‌రావు, తాళ్ల వెంకట్‌రెడ్డి, చిట్ల శ్రీనివాస్, రామారావు, దేవేందర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ స్థానం ఇస్తుందన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో కుల, మత, పార్టీలకు అతీతంగా అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయించి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

డంపింగ్ యార్డును వేరే చోటుకు తరలించాలి



మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణంలోని రాంనగర్ బందం వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును వేరే చోటుకు తరలించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డంపింగ్ యార్డుతో ఈదులగూడ, రాంనగర్ బందం, బాదలాపురం, అవంతీపురం, గూడూరు, కిష్టాపురం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో డంపింగ్ యార్డ్‌లో తడి, పొడి చెత్తను వేరు వేసి వర్మి కంపోస్టు తయారు చేసేవారని, నేడు వ్యర్థాలన్నింటినీ కాల్చి వేస్తుండటంతో వస్తున్న పొగతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. డంపింగ్ యార్డ్‌ను వేరే చోటుకు తరలించేందుకు అధికారులు, పాలకులు చర్యలు తీసుకోకుంటే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు మల్లు గౌతంరెడ్డి, వాడపల్లి రమేష్, పధాని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

హాలియా: సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విధుల్లో చేరే విధంగా ప్రభుత్వంతో చర్చలు జరపాలని బుధవారం హాలియాలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఎస్ఎఫ్ఐ సంఘం నేతలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యాసంస్థల వసతి గృహాల్లో విద్యార్థులకు నాసిరకం బియ్యం పంపుతున్నారని, సివిల్ సప్లయ్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, గురుకుల, వసతి గృహాల్లో చదువుకునే పేద విద్యార్థులు తినే బియ్యం నాసిరకం కావడంతో ఫుడ్ పాయిజన్‌కు గురవుతున్నారని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగదీశ్, కోరే రమేష్ తదితరులున్నారు.



హాలియాలో కలెక్టర్ త్రిపాఠికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

జిల్లా స్థాయి క్రీడాపోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ యాదగిరి

గుర్రంపోడు: తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో బుధవారం గుర్రంపోడు మండల కేంద్రంలో నిర్వహించిన మాథ్స్ టాలెంట్ టెస్టులో ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి నోముల యాదగిరి తెలిపారు. పాల్వాయి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి రామ్‌చరణ్ ప్రథమ స్థానంలో, కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి సీహెచ్ శివశంకర్ రెండవ స్థానం, నడికూడ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని దాసరి దీప్తి, పాల్వాయి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని మల్లోజు అక్షయ తృతీయ స్థానంలో నిలిచారు. మోడల్ స్కూల్ విభాగంలో హరీష్ మొదటిస్థానం, ధరణి రెండవస్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై నట్లు తెలిపారు. వీరిని పిట్టలగూడెం కాంప్లెక్స్ హెచ్ఎం యాదయ్య, తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడు అద్దంకి సునీల్‌కుమార్, మండల కన్వీనర్ జయరాజ్, వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు శ్రీదేవి, వెంకటేశ్వర్లు, విజయనిర్మల, సురేష్ తదితరులు అభినందించారు.

'ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్'

నల్లగొండ టూటౌన్ : గత అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం నల్లగొండలోని ఎన్జీబీ కాలనీలో బూత్ కమిటీ అధ్యక్ష ఎన్నిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టారని, వానాకాలం రైతుబంధు ఇవ్వకుండా రైతాంగాన్ని మాయమాటలతో మోసం చేశారని ఆరోపించారు. వృద్ధులకు, దివ్యాంగులకు పెంఛన్లు పెంచలేదని, మహిళలకు నెలకు రూ. 2500, విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని మోసం చేశారన్నారు. అనంతరం నాలుగు బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో బండారు ప్రసాద్, గోలి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

దేవరకొండ: క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి అన్నారు. సీఎం కప్ సందర్భంగా బుధవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. రెండు రోజుల పాటు కొనసాగే క్రీడా పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో వంటి క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డానియల్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, కమిషనర్ సుదర్శన్, వైస్ చైర్మన్ రహత్అలీ, ఎంఈఓ మాతృనాయక్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

మిర్యాలగూడ: క్రీడా నైపుణ్యాలు కలిగిన గ్రామీణ స్థాయి క్రీడాకారులను గుర్తించేందుకు సీఎం కప్ దోహదపడుతుందని దామరచర్ల తహసీల్దార్ జవహర్‌లాల్ అన్నారు. బుధవారం దామరచర్లలో నిర్వహించిన సీఎం కప్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, ప్రధానోపాధ్యాయుడు బండ వెంకట్‌రెడ్డి, కోల శ్రీనివాస్, పీఈటీ నాగలక్ష్మి, రాంరెడ్డి, షమీం అక్తర్, రాము, సతీష్, నాగేశ్వర్‌రావు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

పెద్దవూర: యువత క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుంటే భవిష్యత్‌లో ఏదైనా సాధించవచ్చని తహసీల్దార్ సరోజ పావని అన్నారు. బుధవారం పెద్దవూర మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలను ఎంపీడీఓ మానె ఉమాదేవి, ఎంఈఓ తరి రాములుతో కలిసి ప్రారంభించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంలు శ్రీనివాస్, సుదర్శన్, ఫిజికల్ డైరెక్టర్లు విమల, శోభారాణి, శివరాం, కూతాటి మురళి, లెనిన్‌బాబు, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ టోర్నమెంట్ ఎంపిక పోటీలు

చింతపల్లి : తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామీణ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మైదానంలో మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుజాత, ఎంఈఓ అంజయ్య బుధవారం తెలిపారు. క్రీడాకారులు సమయపాలన పాటించి క్రీడాపోటీలు విజయవంతం చేయాలని కోరారు.

క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలి

త్రిపురారం: యువత, విద్యార్థులు క్రీడాపోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని త్రిపురారం ఎంపీడీఓ విజయ కుమారి, నిడమనూరు ఎంపీడీఓ వెంకటేశం, తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. బుధవారం నిడమనూరు, త్రిపురారం మండలాల్లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.

నేడు సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు

గుర్రంపోడు: సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం గుర్రంపోడు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మంజుల తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మిర్యాలగూడ: గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తోందని ఎంపీడీఓ రమేష్ అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 12న మిర్యాలగూడ మండలంలోని క్రీడాకారులకు, 13న మిర్యాలగూడ పట్టణంలోని క్రీడాకారులకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకుని పోటీల్లో పాల్గొనాలని పేర్కొన్నారు.



మిర్యాలగూడ: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రమేష్



పెద్దవూరలో సీఎం కప్ పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ సరోజ



దామరచర్లలో సీఎం కప్ పోటీలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ జవహర్‌లాల్



త్రిపురారంలో బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ విజయ కుమారి, తహసీల్దార్ ప్రమీల

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభం



రెడ్డికాలనీలో ఇంటింటి సర్వే చేస్తున్న వార్డు ఆఫీసర్ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ టౌన్: గతేడాది డిసెంబర్‌లో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించేందుకు మున్సిపాలిటీలో ఇంటింటి సర్వే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీ, వినోభానగర్, హనుమాన్‌పేట తదితర ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్లు సర్వే చేశారు. రెడ్డి కాలనీలో నిర్వహించిన సర్వేలో వార్డు ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, గోదాల జానకిరాంరెడ్డి, శ్రీనివాస్‌రావు, ఎలిజాల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, యాదిరెడ్డి, శ్రీను తదితరులున్నారు.

లక్ష్యసాధనకు కృషిచేయాలి

దేవరకొండ: విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని సమాజ సేవకులు, పర్యావరణ వేత్త పెండెం కృష్ణకుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ మండల పరిధిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలకు వివిధ దేశ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, స్ఫూర్తి ప్రదాతల చిత్రపటాలను బహూకరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, అధ్యాపకులు, విద్యార్థులున్నారు.



చిత్రపటాలను బహూకరిస్తున్న కృష్ణకుమార్

మాలధారులకు ఆర్థికసాయం

వేములపల్లి (మాడ్గులపల్లి): మాడ్గులపల్లి మండలంలోని చిరుమర్తి గ్రామానికి చెందిన ముగ్గురు మాలధారులు శబరిమలకు వెళ్లేందుకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం శ్రీసోమేశ్వర ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం రూ.30వేలను అందజేశారు. ఈసందర్భంగా సోమేశ్వర ధార్మిక అధ్యక్షుడు, శివాలయ కమిటీ అధ్యక్షుడు గజ్జి మధుసూదన్, అమృతవల్లి దంపతులకు మాలధారులు కృతజ్ఞతలు తెలిపారు.



నగదు అందజేస్తున్న మధుసూదన్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు రాజ్యాంగ విరుద్ధం



కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్‌కు వినతిపత్రం అందజేస్తున్న తాళ్లపల్లి రవి



వినతిపత్రం అందజేస్తున్న మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు యేకుల సురేష్

మిర్యాలగూడ టౌన్: కొండమల్లేపల్లి: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ బుధవారం నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం రాజ్యాంగ విరుద్ధమని, దీనిని మాల మహానాడు వ్యతిరేకిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా 1267 కులాలను ఒకే జాబితాలోకి చేర్చి రిజర్వేషన్లు కల్పించారని, స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు గడిచినా ఎస్సీలకు కల్పించిన 15శాతం రిజర్వేషన్ మాత్రం అమలు కావడం లేదన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పాని నగేష్, దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, మాలమహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, నల్లగొండ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఏకుల రాజారావు, జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాల కృష్ణ, పేరుమల అనిల్‌కుమార్ తదితరులున్నారు. అదేవిధంగా మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు యేకుల సురేష్ ఏక సభ్య కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

దేవరకొండ: పట్టణంలోని శ్రీ వాసవి కల్యాణ మండపంలో గురువారం లయన్స్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ బుధవారం తెలిపారు. హైదరాబాద్ యశోద ఆస్పత్రి వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

నేడు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

చింతపల్లి: గ్రామపంచాయతీల ఎన్నికల సందర్భంగా చింతపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ సుజాత బుధవారం తెలిపారు. ఈ నెల 7న ప్రదర్శించిన పోలింగ్ స్టేషన్ల వివరాలపై అభ్యంతరాలు తెలిపేందుకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్, డిక్షనరీల పంపిణీ

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బుధవారం కస్తూర్బా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిక్షనరీ, నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందజేశారు. ఎంఈఓ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. కస్తూర్బా ఫౌండేసన్ సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్, మహేష్, నవీన్ రెడ్డి, నరేందర్, జహంగీర్, రాము, జితేందర్‌యాదవ్ పాల్గొన్నారు.



డిక్షనరీ, స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

నిందితుడిపై చర్యలు తీసుకోవాలి



ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం దామాయిగూడ మున్సిపాలిటీలోని రాజీవ్ గృహకల్ప వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో బుధవారం కొండమల్లేపల్లి ఎస్ఐకు ఫిర్యాదు చేశారు. వారిలో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, జిల్లా రాములు, ధర్మపురం శ్రీను, ఆడెపు శ్రీను, మేదరి ప్రసాద్, కందుల చంటి, వస్కుల అనిల్ తదితరులున్నారు.

సీపీఎస్‌ను తక్షణమే రద్దు చేయాలి



గుర్రంపోడులో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

గుర్రంపోడు: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల పాలిట శాపమని, వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను వర్తింపజేయాలని ఉపాధ్యాయులు కోరారు. ఈమేరకు బుధవారం గుర్రంపోడు మండల కేంద్రంలో వారు కరపత్రాలను ఆవిష్కరించారు. సీపీఎస్‌ను రద్దు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకుడు యాదగిరి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సైకిళ్లు అందజేత

నల్లగొండ రూరల్: పేద విద్యార్థులకు విద్యాపరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నిహారిక అన్నారు. నల్లగొండ మండలంలోని నర్సింగ్‌బట్ల హైస్కూల్‌లో చదువుకున్న ఏడుగురు బాలికలకు బుధవారం ఆమె సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా నిహారిక మాట్లాడుతూ విద్యార్థినులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. కార్యక్రమంలో శ్యాంసుందర్, కోటిలింగం, ఎంఈఓ అరుంధతి, మారయ్య, అమర్‌నాథ్, మేఘనాథ్, సత్తయ్య, సుధాకర్, ప్రవీణ్, యాదయ్య, భూపాల్‌రెడ్డి, శ్రీదేవి, రాజు, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.